

# వేటగాడి

## పోతుకూచి సాంబశివరావు

అది పాపాఘ్ని నది. దాదాపు రెండు ఫర్లాంగుల వెడల్పుతో మధ్యలో ఇసుకతిన్నెలు, నీటిపాయలు కనిపిస్తున్నాయి. ఇరువైపుల ఎత్తైన కొండలు ఎర్రగా ఛేదింపబడ్డ రాతిరూపాలు, ఎదురెదురుగా స్వాగతం చెప్తున్నట్లు కనిపిస్తున్నాయి. పక్కనే ఆంజనేయస్వామి దేవాలయం కనిపిస్తుంది. అది ఊరు గుడి. ప్రాంతం కడప జిల్లా.

నారాయణ ఆ ప్రాంతం సందర్శించడం మొదటిసారి. ఒక స్వామి యజ్ఞం చేయడం అతను చూసాడు. శిరోముండనం, కాషాయవస్త్రాలు చేతిలో కర్ర గుండ్రని చామనచాయ వర్ణం, ఆ స్వామికి ఒక ఆకారం స్ఫురింపచేస్తాయి. నారాయణ యజ్ఞం సమీపానికి వెళ్లాడు. దారిలో బెంగుళూరువెళుతూ గుడిచూడాలని ఆగాడు. స్వామి దర్శనం చేసుకుని ఆంజనేయుని గుడిలో కొబ్బరికాయకొట్టి ప్రసాదం తీసుకుని బైటికొచ్చాడు. ఒక విదేశీ వనిత కనిపించింది గుడిమెట్లదగ్గర. మోకాలుదాకా ఎర్రగౌను, వేల్లాడుతున్న శిరోజాలు, బూడిదరంగు వర్ణంలో కోలముఖం, చేతిలో హేండ్ బాగ్, ఒక ఆవారాలా కనిపించిందామె. మెట్లుదిగి ఒస్తూంటే ఆమె పలకరించింది ఆంగ్లంలో. ఇది ఆంజనేయస్వామి దేవాలయమా? అని అడిగింది. ఔనన్నాడు నారాయణ. తన పేరు జోన్స్ అని చెప్పింది. అమెరికానుంచి ఒచ్చానని, భారతీయ సంస్కృతి తనకు చాలా ఇష్టమని హిందూ దేవుళ్లంటే తనకెంతో నమ్మకమూ సంతోషమూ అని ఆమె విచిత్రంగా చెప్పకోసాగింది. గుడిచూస్తారా అన్నాడు నారాయణ. ఔనందామె. ఆమెను గుడిలోకి తీసుకెళ్లి ఆంజనేయస్వామి దర్శనం చేయించాడు. రావణ సంహారం తర్వాత రాములవారు పుష్పకవిమానం ఎక్కి తిరిగివస్తూ ఈ కొండమీద విడిది చేసారని ఆ సమయంలో విరామంగా అల ఒకగా తన బాణంతో ఆంజనేయస్వరూపం చిత్రించారని, ఆ స్వరూపం తర్వాత ఒక శిల్పి మలిచాడని ఆ దేవునికి ఎడమచేతి చిటికినవేలు లేదని అక్కడ చరిత్ర చెబుతోంది. ఆ చరిత్ర విన్న జోన్స్ చాలా ఆనందించింది. ఇటువంటి పౌరాణిక కథలు మాదేశంలో లేవు అని జోన్సనాలిక చప్పరించింది.

దైవదర్శనమయ్యాక ఇద్దరూ పాపాఘ్ని నదివైపు నడిచారు. ఇద్దరూ బెంగుళూరి వెళ్లిపోవాలని ఒకరొకరు మాటల్లో అనుకున్నారు. బెంగుళూరు బస్సులు ప్రొద్దుటూరు ప్రాంతంనుంచి సాయంత్రం 6 గంటలకు రావచ్చని అక్కడి బస్టాండులో విషయం తెలిసింది. అందువల్ల చల్లగాలి పీల్చుకుందామని పాపాఘ్ని నదిలోని ఇసుకతిన్నెలవైపు ఇద్దరూ నడిచారు. తిన్నగా ఇద్దరూ వెళ్లి నదీపాయవున్న ఇసుకతిన్నెదగ్గర కూర్చున్నారు. జోన్స్ తన సంచిలోంచి ఒక పొడుగుపాటి టవల్ తీసి ఇసుకతిన్నెపైన పరిచింది. ఇద్దరూ కూర్చున్నారు. ఇసుకతిన్నెపై జోన్స్ కాళ్లు చాపింది. ఆ కాళ్లకు నదీప్రవాహం కెరటాలు తగుల్తూ ముందుకు సాగిపోతున్నాయి. ఆ కెరటాలను ఆమె అల్లకల్లోలంచేస్తూ జోన్స్ కాసేపు ఆడుకుంది.


నారాయణ ఆమెనడిగాడు.... బెంగుళూరులో ఎన్నాళ్లనుంచి వుంటున్నారు? ఏం చేస్తున్నారు? అని. రెండేళ్లక్రితం తాను బెంగుళూరు ఒచ్చానని భరతనాట్యం నేర్చుకుంటున్నానని ఆమె చెప్పింది. నృత్యం అంటే తనకెంతో ప్రీతి అని ఖాళీవున్న సమయాల్లో నృత్యం చేసుకోవడం ఆమెకి అలవాటని చెప్పింది. ఆ మాట రాగానే హఠాత్తుగా లేచి నిలబడి జోన్స్ తాను నేర్చుకున్న భరతనాట్య భంగిమలు ఒక్కొక్కటీ నారాయణకి చెప్పింది. నారాయణ చాలా సంతోషించాడు. తనకు సంగీతం వచ్చునని నారాయణ చెప్పగానే జోన్స్ అతన్ని ఒక పాటపాడమని పట్టుపట్టింది. నారాయణ ఒక జావళదం పాడాడు. అతను మధురంగా పాడుతున్నంతసేపు జోన్స్ నాట్యంచేస్తున్నట్లు అనేక హావభంగిమల్లో తేలిపోయింది. మధ్యలో ఇద్దరి చూపులూ రోడ్డుమీదికి ప్రసరిస్తున్నాయి. బెంగుళూరు బస్సు వచ్చిందేమోనని అది కనిపించకపోవడంవల్ల ఇద్దరూ ఏవో మాట్లాడుకుంటూ తమ దేశాల విశేషాలు చెప్పకుంటూ ఒకర్నొకరు ఆత్మీయంగా కబుర్లు చెప్పకుంటున్నారు. చీకటి పడింది. ఇంకా బస్సు రాలేదు. ఇద్దరూ కలిసి రోడ్డువైపు నడిచారు. మధ్యలో ఇద్దరూ ఇసుకతిన్నెల్లో నడుస్తూంటే జోన్స్ కాలు ఇసుకలో కూరుకుపోవడం నారాయణ ఆమె చెయ్యిదిగపట్టి పైకి లాగడం జరిగింది. ఆ వూపులో నారాయణ కాలు పట్టుతప్పి కిందపడడం జోన్స్కూడా అతని మీదపడడం జరిగింది. ఎక్కడో ఆకాశంలో నీలిమబ్బు, చల్లగాలి, తర్వాత వెలుగు మెరుపు కనిపించాయి. ఇద్దరూ లేచి ఒకరిపై ఒకరు ఏ వ్యాఖ్యానం చేసుకోకుండా నవ్వుకుంటూ లేచి నిలబడ్డారు. అట్లాగే ఇద్దరూ చేతులు పట్టుకుంటూ రోడ్డుమీదికి ఒచ్చారు. అక్కడ బస్సుకంట్రోలర్ని బెంగుళూరు బస్సు ఎప్పుడొస్తుంది అని అడిగితే ఏమో చెప్పలేం అన్నాడు. ఈపాటికి రావల్సిందే అన్నాడు. చీకటి పడడంవల్ల నదీతీరంపైన అక్కడక్కడా లైట్లు వెలుగుతున్నాయి. చీకటి దట్టంగా అల్లుకుంటోంది. నదీతీరం అవతలి కొండ చీకట్లో ఏదో బూచిలా కనిపిస్తోంది.

ఇద్దరికీ ఆకలేసింది. నారాయణ తన సంచిలోంచి కొబ్బరి ప్రసాదం తీసి ఇది మీరు తింటారా అన్నాడు. ఈలోగా ఎక్కడ్నించి ఒచ్చిందో ఓ పెద్దకోతి ఆ కొబ్బరిచెక్క అతని చేతుల్లోంచి హఠాత్తుగా లాక్కుపోయింది. ఆ దృశ్యంచూసి జోన్స్పకపక విరగబడి నవ్వింది. ఏం ఫర్వాలేదు. నాదగ్గరున్న కొబ్బరిచెక్క మీరు తినండి అనిజోన్స్ అటూఇటూ కోతులురాకుండా చూసి నారాయణకు అందించింది. ఇద్దరం తిందాం అన్నాడు నారా-

యణ. పక్కనేవున్న ఓ చిన్న రాతిగట్టుమీద ఇద్దరూ కూర్చున్నారు. రామాయణం, ఆంజనేయునిస్వామి భక్తి గురించి కథలు కథలుగా నారాయణ జోన్స్‌కు చెప్తాడు. రాత్రి 8 గంటలౌతోంది. మళ్లీ బస్ కంట్రోలర్‌ని బెంగుళూరు బస్సుగురించి అడిగితే బస్సు దారిలో చెడిపోయిందని ఈ రోజుకురాదని మెల్లగా వార్తందించాడు. నారాయణకూ జోన్స్‌కూ ఏం చేయాలో తోచలేదు. గుడిపక్కనే స్వామివారి యజ్ఞం అగ్నిమంటలు భగభగ మండుతున్నాయి. దేవాలయం ట్రస్ట్ ఆఫీసు మూసివేసివుంది. పక్కనే వున్న ధర్మసత్రాల్లో గదులేమైనా ఖాళీగా ఉన్నయాని ఇద్దరూ అడగడానికి వెళ్లారు. మొదట ఖాళీలేదన్నారు. చివరికి ఒకేగది ఖాళీ ఉందన్నారు.

నవ్వుతూ మీరాగదిలో ఉండండి అందామె. మరి మీరెక్కడుంటారు? అన్నాడు నారాయణ. గుడిమెట్లమీద కాలక్షేపం చేస్తానంది, జోన్స్.

నేను మగాడ్ని నేను వీధుల్లో పడుకున్నా ఫరావాలేదు. మీరే ఈ గది తీస్కోండి అన్నాడు నారాయణ. జోన్స్ పకపక నవ్వుతూ ఈ గొడవంతా ఎందుకూ మనిద్దరం తీసుకుందాం లెండి అంది. గదిలోపల లైటులేదు. ధర్మసత్రం చౌకీదారు చిన్న హారికెన్‌లాంతర్ తెచ్చిపెట్టాడు. పడుకోవడానికి మంచాల్లేవు ఓ పత్రంజి తెచ్చివేసాడు. దానిమీద ఇద్దరూ నిలువుగా పడుకోవడం కష్టం అందువల్ల కాళ్లు కిందపడేలా ఇద్దరూ అడ్డంగా పడుకోవాలని చేతిలోవున్న బేగులు తలకింద పెట్టుకోవాలని నిర్ణయం చేసుకున్నారు. మరి రాత్రి భోజనం ఏం చేయాలో తోచక వాళ్లాసంచీలు గదిలో పడేసుకుని తాళంవేసుకుని బస్టాండ్‌దగ్గరకు వచ్చారు. అక్కడ చిన్న కిళ్లీషాపు ఒక టీ హోటల్ కొబ్బరికాయల దుకాణంతప్ప మరేంలేదు. నారాయణ ఓ డజను అరటిపళ్ళు రెండు కొబ్బరికాయలు కొన్నాడు. ఇద్దరూ టీ సేవించారు. నదీతీరం రాతిగట్టుమీద కూర్చుని అరటిపళ్లూ కొబ్బరిచెక్కలూ ఆరగించారు. రాత్రి పదైంది. ఇద్దరూ గదికిపోదామని లేవబోయారు. బస్టాండులో సర్దుమణిగింది. నదీతీరమంతా చీకటిగా ఉంది ఏదో పెద్ద శబ్దం, వెలుగు దూరంనుంచి వినిపించి కనిపించింది. ఇద్దరూ ఆశ్చర్యపోయారు ఆకాశంలో విష్ణుచక్రం తిరిగినట్లు ఆ వెలుగు గిరగిర తిరిగి కొండవెనకవైపు వెళ్ళిపోయింది నారాయణ పెద్ద పట్టించుకోలేదు. కాని జోన్స్‌కు అది చాలా ఆశ్చర్యమనిపించింది ఆ కొండల్లో గాలుల రాపిడివల్ల అటువంటి వెలుగుపుట్టే అవకాశముందని లేదా కొండల్లో ఎండుచెట్లు ఏవైనా అంటుకుని



మంటల వెలుగులు పైకి ఎగిసి ఉండొచ్చని నారాయణ వివరించి చెప్పాడు. కాని జోన్స్ అలా జరగడం చూడడం మొదటిసారి కనక ఆమె ఆశ్చర్యానికి నారాయణ వివరణ సరైన సమాధానం ఇవ్వలేకపోయింది. విశ్రాంతి తీసుకుందామని, ఇద్దరూ గదివైపు వెళ్లారు. గది అరుగుమీద కుండలో ఉన్న నీళ్లతో ముఖం కడుక్కున్నారు. మంచినీళ్లు తాగారు. గదిలో పడుకున్నారు. నారాయణ ఏదో కూనిరాగం తీస్తున్నాడు. దడదడ అలికిడైంది. ఒక ఎలక నారాయణమీద ఎగిరి జోన్స్ ఒళ్లో దూకి పారిపోయింది. జోన్స్ గబుక్కున లేచికూర్చుని కంగారు పడింది. తెల్లారేప్పటికి ఈ ఎలకలు మన్ని కొరికేస్తాయి అంది జోన్స్ పకపక నవ్వుతూ. మరేం చేద్దాం అన్నాడు నారాయణ. నువ్వు పాడు నేనాడతా . అంది. హరికేన్ లాంతర్ లైట్లో జోన్స్ పసిమి బంగారం మేలిమిముద్దలా వెలిగిపోతోంది. నారాయణ కళ్లల్లో వెలుగు ఆవరిస్తోంది. అతనొక పాటపాడితేఆ పాటకు అతివేగంగా పదాల నర్తనను చూపించి జోన్స్ అలిసిపోయి కిందకి ఒరిగిపోయింది. నారాయణ ఆమెను పట్టుకున్నాడు.చేతులు వక్షస్థలాన్ని అనుకోకుండా మెత్తగా తాకాయి. జోన్స్ ఒక నిమిషం కళ్ళుమూసుకుని అతని బాహువుల్లో ఇమిడిపోయింది. ఆ మౌనం ఆ అంగీకారం ఆ చీకటిగది ఆ గుడ్డి వెలుతురు వారిద్దరి సాంగత్యం బైట చలిగాలి వానతుంపర ఏదో-విధమైన విచిత్రమైన అనురాగ వాతావరణం ఏర్పడింది. జోన్స్ తమకం ఆపుకోలేక నారాయణ్ను విదేశీ పద్ధతిలో గట్టిగా చుంబించింది. నారాయణకు ఉద్రేకం ఆగలేదు. చుట్టూ ఎలకలు పరిగెడుతున్నా వాటిమీద భయంలేక జోన్స్ నారాయణ పాముల్లా మెలికలు వేసుకుని గాఢానురాగ బంధాల ఆనందంలో మునిగితేలిపోయారు.

ఇద్దరూ తేరుకునేప్పటికి రాత్రి రెండు దాటింది. జోన్స్ లేచి నిలబడి నేను నిన్ను ప్రేమిస్తున్నాను నారాయణా అంది. అదేమాట నారాయణ ప్రతిస్పందనగా అనలేకపోయాడు. ఐతే ఆమెను హత్తుకుని ముద్దుపెట్టుకున్నాడు. అందులోనే ప్రతిస్పందన భావం ఉందని జోన్స్ అనుకుంది. ఆ రెండుగంటల సమయంలో గదిలో ఉక్కవల్ల ఇద్దరూ బైటికొచ్చారు. రెండు గజాలదూరంలో ఉన్న బస్టాండుదగ్గరకి, నదీతీరం దగ్గరకి మళ్లీ ఒచ్చారు. ఒణికించే చలిగాలి జోరుగా వీస్తోంది. నారాయణా జోన్స్ ఒకర్నొకరు చాలా దగ్గరగా హత్తుకుని నదీతీరంవైపు నడిచారు. దూరాన కొండల్లో గుడ్డివెలుతురొకటి కనిపించింది. అది బహుశ ఎదురుకొండలోని గుడిలో దీపమై వుంటుంది. అనుకున్నారు. ఆ వెలుతురు క్రమక్రమంగా గాలిలో పయనిస్తూ వారిద్దరివైపూ ఒస్తోంది. జోన్స్ భయపడింది. నారాయణ తదేకంగా చూస్తున్నాడు. మరుక్షణంలో వెలుతురు మాయమైంది. తమ వెనక ముసలి అవ్వ ఒకతె కనిపించింది. భోజనం పెడతాను ఒస్తారా అంది. నారాయణ అడిగాడు ఎవరు నువ్వు? ఈ పక్కనే గుడిసెల్లోఉంటాను అందామె. నారాయణకు అనుమానం ఒచ్చినా ఆమెవెంట నడిచాడు. నాలుగడుగులు ముందుకు వేసినాక ఆమె ముసలిరూపం మాయమైంది. ఒక అందమైన యువతిలా వెనక్కి కొంటెచూపులు చూస్తూ నడిచింది. నారాయణకి భయంవెయ్యలేదు. కాని జోన్స్ భయపడింది. ఐనా ధైర్యంచేసి వాళ్లు ముందుకడుగువేసి ఆమె వెంటనడిచారు. మరో రెప్పపాటులో ఓ చిన్న బాలిక ముందు నడుస్తోంది. ఆ అందమైన యువతి కనిపించలేదు. ఆ పిల్ల వెనక్కి తిరిగి వాళ్ళని ఆహ్వానించింది. గుట్టదాటి గుడివైపు నడుస్తున్నపుడు మళ్లీ మొదటి ముసలి అవ్వ ఆకారం కనిపించింది. నారాయణకి ఆశ్చర్యంవేసింది. జోన్స్ అడిగింది ఇది దయ్యమా, దేవతా అని. ఏదైనా కావచ్చు. ఐనా ఆంజనేయస్వామి గుడిపరిసరాల్లో దయ్యాలుండే అవకాశంలేదు అన్నాడు నారాయణ. ఆ ధైర్యంతో ఇద్దరూ ముసలవ్వని వెంబడీ వెళ్లారు.

ఎదురుగా గుడిసెలోకి ఆమె ఆహ్వానించింది. గుడిసె పరిశుభ్రంగా ఉంది. ఒకచో-



## ఆయుర్వేద వైద్యసలహాలు

**జి. మురళి, చిత్తూరు**

ప్రశ్న:- దగ్గు, కఫము, పిల్లికూతలు ఆయాసం నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి మహాలక్ష్మీ విలాసరసం చ్యవప్రాశ్యా కాల్షియంతో వాడవలయును.

**చిర్రా ఉప్పలయ్య, వరంగల్లు**

ప్రశ్న:- గజ్జి, దురదలు నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి రసోత్తమాది లేపం పైకి రాయవలయును. శారిబాద్యాసవం ఉదయం రెండు చెంచాలు, సాయంకాలం రెండు చెంచాలు మంచినీటితో కలిపి సేవించవలయును. సుగంధాది లేహ్యం ఉదయం 10 గ్రా. సాయంకాలం 10 గ్రా. తినవలయును.

**ఎస్. శ్యామసుందర్, తిరుపతి**

ప్రశ్న:-తల త్రిప్పట, గ్యాస్టిక్ ట్రబుల్, మలబద్ధకం నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి చంద్రావర్తి రసం త్రిఫల చూర్ణం కలిపి ఉదయం, సాయంకాలం వాడవలయును. స్వర్ణక్రవ్యాద రసం+ పైత్యాంతక రసం + కాసీస సిందూరం కలిపి మాత్రలు చేసి ఉదయం- సాయంకాలం వాడవలయును. రాత్రి పరుండబోవునప్పుడు త్రివృత్ లేహ్యం 10 గ్రా. తిని వేడినీరు త్రాగవలయును.

**ఎం. అప్పారావు, పాలకొండ**

ప్రశ్న:-మూలవ్యాధి, రక్తంపడుట నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి అర్శోహర చంద్ర ప్రభాదివటి ఉదయం 1మా- సాయంకాలం 1 మా వాడవలయును. చంద్రకళారసం రక్తం పడునప్పుడు మాత్రమే వాడవలయును.

**కె. వి. యస్. రావు, కర్నూలు**

ప్రశ్న:-బొల్లి మచ్చలు నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి శ్విత్రహరలేపం మచ్చలపై రాయవలయును. ఖదిరారిష్టం ఉదయం రెండు మూతల అరకు సాయంకాలం రెండు మూతల అరకు మంచినీటితో కలిపి సేవించవలయును. సుగంధాది లేహ్యం ఉదయం 10 గ్రా సాయంకాలం 10 గ్రా తినవలయును.

**ఎస్. వి. జోగేశ్వరరావు, మద్రాసు-42**

ప్రశ్న:- నోటిలో పుండ్లు నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి హేమసుందర రసం + మహాపైత్యాంతక రసం మాదీఫల రసాయనంతో వాడవలయును.

**రాజవీరు**

ప్రశ్న:- అతిమూత్రము, నరముల బలహీనత నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి తారకేశ్వర రసం ఉదయం- సాయంకాలం, వసంతకుసుమాకరం వెం 4 మాత్రలు ఉదయం ఒక మాత్ర, సిద్ధమకరధ్వజ మాత్రలు సాయంకాలం 1 మాత్ర వాడవలయును.

**పేరులేదు**

ప్రశ్న:- అజీర్ణం, డొక్కలో నొప్పి నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి స్వర్ణక్రవ్యాది రసం + పైత్యాంతక రసం + శూలకురారా కలిపి మాత్రలు చేసి ఉదయం- సాయంకాలం వాడవలయును. రాత్రి పరుండబోవునప్పుడు త్రివృత్ లేహ్యం 10 గ్రా. నమిలి మ్రింగి వేడినీరు సేవించవలయును.

**బి. విశ్వనాధరావు, హైదరాబాదు**

ప్రశ్న:- మెడనొప్పి, కాలినొప్పి నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి మహాయోగ రాజగుగ్గులు ఉదయం- సాయంకాలం వాడవలయును వాతారి తైలం పైకి మర్దనా చేయవలయును ●

---

ట పార్వతీదేవి ఫొటో పక్కన దీపం అగర ఒత్తులూ వెలుగుతున్నాయి. ఆ పక్కనే పళ్లెంలో జాంపళ్లు, అరటిపళ్లూ కనిపించాయి. ఆ పళ్లున్న ప్లేటు ఆ అవ్వ వారిద్దరికీ అందించింది. నారాయణ తినాలాలేదా అని ఆలోచించాడు. తిందామంది జోన్స్. అప్పటికి దూరాన తొలికోడి కూత వినిపించింది. ఇద్దరూ చెరో అరటిపండూ తిన్నారు. అవ్వ పక్కకు వెళ్లి మళ్లీ కనిపించలేదు. అవ్వకోసం పిలిచాడు నారాయణ. ఆమె లేదు. దూరాన గ్రామస్థులు తమ పశువుల మందను తోలుకువెళుతున్నారు. తూర్పు దిక్కున కొద్దిగా వెలుగు రేఖలు కనిపించాయి. నారాయణ ఆశ్చర్యంతో జోన్స్‌ను తీసుకుని బైటికొచ్చేసాడు. వెనుతిరిగి ఆకాశం వైపు చూసాడు. అది పాపాగ్ని నది. ఇసుక తిన్నె. వెనక వాళ్లు చూసిన గుడిసె కూడా లేదు. చేతిలో పళ్లెం, పళ్లూ అలాగే వున్నాయి. అది మిధ్యకాలేదు. జరిగిన సంఘటనకు ఆశ్చర్యపోతూ ఇద్దరూ తమ ధర్మసత్రం గుడివైపు నడిచారు. చౌకీదారు బైట కాపలా కాస్తున్నాడు. చౌకీదార్ను పిలిచి నారాయణ అడిగాడు ఈ చుట్టుపక్కల దయ్యాలున్నాయాని. ఇక్కడ దయ్యాలేటి బాబూ ఆంజనేయ స్వామి గుడిదగ్గర దయ్యాలుండవన్నాడు. రాత్రి జరిగిన సంఘటన నారాయణ చౌకీదారుకు చెప్పాడు. మీరెంత అదృష్టవంతులండీ. పాపాగ్ని నది అవతల శివాలయంలోని పార్వతీ అమ్మవారు రాత్రిళ్లు నదీ ప్రాంతంలో పచార్లు చేస్తుందని వింటున్నాం.. ఆమె ఎవరికో పుణ్యాత్ములకు కాని కనిపించదు. అని చౌకీదారు అన్నాడు. నారాయణ ఆ మాటలు భారతీయుడిగా నమ్మగలిగినా జోన్స్ నమ్మలేదు. ఆమె తప్పకుండా ఏదో కొరివిదయ్యమే అంది జోన్స్. కాని ఇంటిక్కూడా తెచ్చుకున్న పళ్లెం పండ్లు మిధ్య కాకుండా జోన్స్‌ను ఆశ్చర్యచకితురాల్ని చేసింది. అయినా మాదేశాల్లో ఇటువంటి సంఘటనలు కొత్తకాదు. దయ్యాలు అనేక తినుబండారాలు కూడా ఇస్తాయి. అంది జోన్స్.

ఇద్దరూ స్నానం చేసుకొని బెంగుళూరు బస్సుకోసం బస్టాండుకు వచ్చారు. ఆంజనేయ గుడి మెట్లమీద కూర్చుని బస్సుకోసం ఇద్దరూ నిరీక్షిస్తున్నారు. ఇంతలో జోన్స్ పెద్ద వాంతి చేసుకుంది. ఆ వాంతిలో రక్తపు ముద్దలు కూడా కళక్కున బైటికి వచ్చాయి. నారాయణ ఆశ్చర్యపోయి పక్క హోటల్ నుంచి నీరుతెచ్చి ఇచ్చాడు. ఆమె మొహం కడుక్కుని నీళ్లు తాగింది. ఏమైంది? అన్నాడు నారాయణ. ఏమీలేదు అందిజోన్స్. ఒంట్లో బాగాలేదా అని పట్టిపట్టిఅడిగాడు నారాయణ. అవును నాకు క్షయరోగం వుంది. అంది జోన్స్. అప్పుడే పూజారి గుడిమెట్లెక్కుతూ చేతిలో ఆంజనేయస్వామి ఆరాధన పళ్లెంపెట్టుకుని ఎదురుగుండా రక్తపు మరకలు చూసి ఆగిపోయాడు. పూజారి వాళ్లను ప్రశ్నించాడు. సంగతి వివరించాడు నారాయణ. పూజారి పళ్లెంలో వున్న విభూది, కుంకుమజోన్స్ ముఖంపై తిలకంగా దిద్దారు. జోన్స్ ఇష్టంలేకపోయినా నవ్వి ఊరుకుంది. పూజారన్నాడు నారాయణ రాత్రి విషయాలు చెప్పిన తర్వాత "అమ్మవార్ని కించపరచకూడదు అందుకే మీరు రక్తం కక్కుకున్నారు" అన్నాడు పూజారి. పూజారి తనదార్ని వెళ్లిపోయాడు. జోన్స్ తన ఆలోచనలో పడింది.

ఇంతలో బెంగుళూరు బస్సు వచ్చింది. నారాయణ, జోన్స్ బస్సుఎక్కారు. జోన్స్ అనాలోచితంగా అమ్మవారికి దణ్ణంపెట్టుకుని లెంపలువేసుకుంది. అది చూచాయిగా గమించినా నారాయణ ఆమె చేతులు పట్టుకుని, హత్తుకుని జోన్స్ నేను నిన్ను ప్రేమిస్తున్నాను అన్నాడు ఇద్దరిముఖాల్లో ఆనందం మెరుగులు వెల్లివిరిశాయి. ఇది అమ్మవారి ఆశీర్వచనం అనుకున్నారు జోన్స్ నారాయణ. బస్సు రోడ్డుమీద సూర్యునివెలుగులో దూసుకుపోతూంది. అద్దాల్లోంచి ఆ రోడ్డంతా వెలుగుదారిలా కనిపించింది జోన్స్‌కు, నారాయణకు ●